మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## వాజ్‌పాయ్‌కు ఘన నివాళి

నర్సాపూర్, డిసెంబరు 25, (ప్రభాతవార్త):

నర్సాపూర్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్సాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 101వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్సాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మాజీ దేశ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ ,జిల్లా కార్యదర్శి బాదే బాలరాజ్, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గుండం శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి లు బోర్‌వెల్ రామ్‌రెడ్డి, సంఘసాని రాజు నాయకులు మహేష్ గౌడ్, నాగేష్, కృష్ణ, పాండు, బాలరాజ్, పూర్ణచంద్రం, శ్యామ్, గణేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి, కుమారుడి హత్య

**మరో వ్యక్తి తీవ్ర గాయాలు.. తెల్లాపూర్ జ్యోతి రావు పూలే కాలనీలో ఘటన**

**రామచంద్రాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** తల్లి, కుమారుడు అనుమానాస్పదంగా హత్యకాగా, మరోవ్యక్తి రక్తపుమడుగులుతో ఆస్పత్రిలో చేరిన సంఘటన గురువారం సంగారెడ్డి జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ప్రాథమికంగా తెలిసిన వివరాల ప్రకారం... నారాయణపేట జిల్లా కర్నేకి చెందిన శివ, వనపర్తిజిల్లా అమరచింతకు చెందిన మహిళ చంద్రకళ(30), కుమారుడు రేవంత్(14)ను తీసుకొని తెల్లాపూర్ జ్యోతిరావుపూలే కాలనీలో నాలుగు రోజుల క్రితం వచ్చి నివాసం ఉంటున్నారు. శివ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఇంట్లో అలికిడి లేకపోవడంతో చుట్టుపక్కలవారు చూసేసరికి తల్లి చంద్రకళ, అమె కుమారుడు రేవంత్ హత్యకు గురయ్యారు. శివ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో శివను స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి కొల్లూరు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ హత్య వివాహేతర సంబంధం నేపథ్యంలో జరిగినట్లుగా పోలీసులు భావిస్తున్నారు.



విద్యార్థులకు బ్లాంకెట్స్ పంపిణీ చేస్తున్న హరీష్‌రావు

## వీధి రౌడీలాగా మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

సిఎం రేవంత్‌రెడ్డి వీధి రౌడీలాగా మాట్లాడుతున్నాడు...రేవంత్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి కొరడా దెబ్బలు కొట్టి తొండలు జొరగొట్టిన తక్కువేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నాసర్‌పూర పిల్టర్‌బెడ్ సమీపంలోగల అర్బన్ గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న గుడ్లు, బియ్యం పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి భోజనం చేసి మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి మళ్లీ గెలుస్తానని శపథాలు చేయడం దెయ్యాలు వేదలు వల్లించినట్లుగా ఉందన్నారు. కమిషన్లు కొట్టుడు చిల్లర మాటలు మాట్లాడడం పార్టీలు మారడం సీట్లు కొనడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. తెలంగాణ తెచ్చిన పోరాట యోధుడు కెసిఆర్ అని కెసిఆర్ లేకుంటే తెలంగాణ లేదన్నారు. తండ్రి లాంటి కెసిఆర్‌పై చిల్లర మల్లర వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు. 20 శాతం కమిషన్ ఇచ్చే వాళ్లకు డబ్బులు విడుదల చేస్తున్నారని కమిషన్ ఇవ్వని వాటికి డబ్బులు ఇవ్వడం లేదన్నారు. చిల్లర మాటలు మాని పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. పిల్లలు చలితో వణుకుతూ ఇబ్బందులు పడుతుండడంతో బ్లాంకెట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.గత 5 నెలల నుంచి విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు మెస్ బిల్లులు రావడం లేదన్నారు. విద్యాశాఖ మంత్రిగా రేవంత్‌రెడ్డి ఉండి కూడా అనాధ పిల్లలకు అన్నం పెట్టడం లేదన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కడవెర్గు రాజనర్సు, గూడాల శ్రీకాంత్‌గౌడ్,కాముని నగేష్ తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు



వేడుకల్లో పాల్గొన్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి,ఎమ్మెల్యే ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. శాంతి, ప్రేమ, కరుణకు చిహ్నమైన ఏసుప్రభువు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలతో జిల్లాలోని చర్చిలన్నీ కిక్కిరిసి పోయాయి. వేకువజాము నుంచే ప్రత్యేక ప్రార్థనలు..సంగారెడ్డి పట్టణంలోని చారిత్రక చర్చిలతోపాటు జహీరాబాద్, పటాన్‌చెరు, సదాశివపేట, నారాయణఖేడ్ నియోజకవర్గాల్లోని ప్రధాన దేవాలయాల్లో వేకువజాము నుంచే వేడుకలు మొదలయ్యాయి. క్రైస్తవ భక్తులు నూతన వస్త్రాలు ధరించి, కుటుంబ సమేతంగా చర్చిలకు చేరుకుని ప్రత్యేక కీర్తనలు ఆలపించారు. పాస్టర్లు ఏసుక్రీస్తు జనన వృత్తాంతాన్ని, ఆయన బోధనలను భక్తులకు వివరించారు.

**విద్యుత్ కాంతులతో మెరిసిన చర్చిలు..**

పండుగను పురస్కరించుకుని జిల్లాలోని చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలు, నక్షత్రాలు(స్టార్స్), క్రిస్మస్ ట్రీలతో సుందరంగా అలంకరించారు. ప్రధానంగా సంగారెడ్డి పట్టణంలోని చర్చిలు జిగేల్‌మన్నాయి. అర్ధరాత్రి గీతాలు ఆలపించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌లు పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. కేవలం క్రైస్తవులే కాకుండా ఇతర మతాల వారు స్నేహితులకు శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ప్రార్థనల అనంతరం క్రైస్తవ కుటుంబాలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఖిమెర్రీ క్రిస్మస్‌ఖి అంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం చర్చిల వద్ద కేక్ చేశారు. ఇంటి వద్ద బంధుమిత్రులకు విందు భోజనాలు ఏర్పాటు చేసి, పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతను ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...**

**సంగారెడ్డి మున్సిపాలిటీ డిసెంబర్ 25, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్ పండుగ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి,ఏసుక్రీస్తు బోధనలు స్మరించుకుంటూ శాంతి, ప్రేమ, సోదరభావం సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు. క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి పండుగలను జరుపుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, డా.శ్రీహరి, మందుల వరలక్ష్మి, మోహన్, కొండల్‌రెడ్డి, వేణుగోపాల్, చేర్యాల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్‌లు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

సంగారెడ్డిలోని మెథాడిస్టు చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో గురువారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు, పాస్టర్‌లతో కలసి కేక్ ను కట్‌చేసి వారికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు స్మరించుకుంటూ శాంతి సందేశాన్ని ఎమ్మెల్యే తెలియజేశారు. క్రీస్తుబోధనలు,ఆచరించిన విధానం మనకు ఎంతో ఉపయోగమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ దేవుడి కృప అందరిపై ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, చింతా సాయినాథ్, జీవి శ్రీనివాస్, విష్ణు, అశ్విన్,రామప్ప, అజ్జు,తదితరులు ఉన్నారు.

## డబ్ల్యూయుఎ మాజీ చైర్మన్ మృతి

**పాపన్నపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త :**

ఘనపురం ఆనకట్ట నీటి వినియోగదారుల సంఘం మాజీ చైర్మన్ మహ్మద్ గులాం ఖాజా బ్రెయిన్ (62) స్ట్రోక్‌తో గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన గులాంఖాజ కాంగ్రెస్ పార్టీలో చురుకైన మైనార్టీ నాయకులు. తెల్లవారుజామున బ్రెయిన్‌స్ట్రోక్ రావడం తో మృతిచెందారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు గోవింద్‌నాయక్, ఆకుల శ్రీనివాస్లు మృతుడు ఖాజా కుటుంబాన్ని పరామర్శించారు.

**పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, తృణ ధాన్యాలు,అపరాల**

# సాగు విస్తీర్ణం భారీగా పెరగాలి

**రాష్ట్ర వ్యవసాయ,సహకార శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్**



అంటుకట్టిన కూరగాయల మొక్కలను పరిశీలిస్తున్న సురేంద్రమోహన్ తదితరులు

**ములుగు, డిసెంబరు 25,ప్రభాతవార్త :**

2047 నాటికి తెలంగాణ రైతు తలసరి ఆదాయం ఏడాదికి రూ.12,53,733 పెరిగేలా ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ కార్యదర్శి కె.సురేంద్రమోహన్ అన్నారు.సిద్దిపేట జిల్లా ములుగు ప్రధాన కేంద్రంగా ఉన్న శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డితో కలిసి సమావేశంలో పాల్గొని మాట్లాడారు.పండ్లు, కూరగాయలు, సుగంధద్రవ్యాలు, తృణధాన్యాలు, అపరాల సాగు విస్తీర్ణం భారీగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కూరగాయల సాగును భారీగా ప్రోత్సహించేందుకు రైతుల నుంచి నేరుగా కూరగాయలు తీసుకునేందుకు కలెక్షన్ సెంటర్లు, మార్కెటింగ్ అన్ఫ్రాస్ట్రక్చర్‌లు భారీగా పెంచుతామని చెప్పారు. పండ్లు ఇప్పుడున్న నాలుగున్నర లక్షల ఎకరాల నుంచి 12 లక్షలు ఎకరాలకు, కూరగాయలు 10 లక్షల ఎకరాలు, సుగంధ ద్రవ్య పంటల సాగు 6 లక్షల ఎకరాలకు విస్తరించేలా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రధానంగా సాగవుతున్న మామిడి ఇతర పండ్ల ఎగుమతులు పెంచేందుకు వేపర్‌హీట్ ట్రీట్మెంట్ ఇర్రేడియేషన్ ట్రీట్మెంట్ సెంటర్లు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు దగ్గరలో ఏర్పాటు చేసేందుకు సిద్దమవుతున్నట్లు తెలిపారు. పెరుగుతున్న వినియోగం నేపథ్యంలో 10 లక్షల ఎకరాల మేర తృణ ధాన్యాలు, మరో 7 లక్షల ఎకరాల అపరాల పంటల సాగు విస్తీర్ణం అవసరమన్నారు. 2025 నాటికి 2.7 లక్షల ఎకరాల్లో ఉన్న పామాయిల్ విస్తీర్ణాన్ని 12 లక్షల విస్తీర్ణానికి చేరుకోవడమే లక్ష్యమని చెప్పారు. మల్బరీ ఉత్పత్తి 8 రెట్లు టస్సర్ సిల్క్ ఉత్పత్తి టార్గెట్గా పెట్టుకున్నట్లు తెలిపారు. 50 లక్షల టన్నుల కోల్డ్ చైన్ సామర్థ్యం,అదనంగా 50 లక్షల మెట్రిక్ టన్నుల వేర్హౌసింగ్ కెపాసిటితో సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.విశ్వ విద్యాలయంలో వసతులు, స్మార్ట్‌క్లాస్ గదులు, ఆర్‌ఎఫ్ఐడి ఆధారిత లైబ్రరీ ఫెసిలిటీస్, రైతుల కోసం ఏర్పాటుచేసిన యూనివర్శిటీ నర్సరీ, విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ డైనింగ్ హాల్, పిహెచ్‌డి విద్యార్థుల పరిశోధన క్షేత్రాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు మేలుచేసే పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం తెలంగాణ ఉద్యాన రంగాన్ని పెంపొందించేందుకు తయారుచేసిన పర్స్పెక్టివ్ ప్లాను అందులో అంశాలను వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి వ్యవసాయ కార్యదర్శి సురేంద్రమోహన్‌కు వివరించారు. కార్యక్రమంలో టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఓఎస్డీ డాక్టర్ కిరణ్‌కుమార్, వర్సిటీ కన్సల్టెంట్ డాక్టర్ వీరాంజనేయులు, టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ సునందిని, కూరగాయల పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ డి.అనితకుమారి, ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ సరోజిని, జిల్లా ఉద్యాన అధికారి సువర్ణ, జెడిఏ డాక్టర్ శ్రీధర్, శాస్త్రవేత్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మత పెద్దలు



క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు

# భక్తిశ్రద్ధలతో మెదక్ జిల్లాలో క్రిస్మస్ సంబరాలు

**జన సందోహంగా మారిన మహాదేవాలయం**

**మెదక్ టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు మిన్నంటాయి. తెల్లవారుజాము నుంచే క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలతో చర్చిలకు చేరుకోవడంతో జిల్లాలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఆసియాలోనే అతిపెద్ద చర్చిలలో ఒకటిగా పేరుగాంచిన మెదక్ చర్చ్ ఈ వేడుకలకు ప్రధాన కేంద్రంగా నిలిచింది. మెదక్‌లోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మెదక్ సిఎస్ఐ చర్చ్‌లో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ చర్చిని విద్యుత్ దీపాలతో, రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు.మెదక్ కెథడ్రల్ చర్చిలో 101, క్రిస్మస్ వేడుకలు అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి.ఆనవాయితీ ప్రకారం ఏసుక్రీస్తు జన్మదినాన్నీ పురస్కరించుకుని తెల్లవారుజామున చర్చి కమిటీ బాధ్యులు శిలువను ఊరేగింపుగా తీసుకొవచ్చి చర్చిలోని ప్రధాన వేదిక మీద ప్రతిష్టించారు. ఉదయం తెల్లవారు జామున 4.30 గంటలకు ప్రాతఃకల ఆరాధనాతో మెదక్‌చర్చిలో క్రిస్మస్ మహోత్సవం ప్రారంభం అయింది.ఇ ంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ భక్తులకు దైవ వాక్యాన్ని ఇచ్చారు.దక్షిణ ఇండియా సంఘం, మెదక్ అధ్యక్ష మండలం సంఘం తరపున క్రైస్తవులకు బిషప్ ఏసుక్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోకంలో ఏసుక్రీస్తు జన్మదినం జరుపని దేశమంటూ ఉండదని అన్ని దేశాలు ఆయన లోక రక్షకుడిగా భావించి జన్మదినాన్ని జరుపుకుంటారని బిషప్ దైవ వాక్యాన్ని అందించారు. సుమారుగా 5 వేల మంది భక్తులు ప్రాతకాల ఆరాధనలో పాల్గొన్నారు.క్రిస్మస్ సందర్భంగా ఏసుక్రీస్తు జన్మవృత్తాంతాన్ని తెలియజేసేలా చర్చిలో ప్రధాన వేదిక ముందు సంప్రదాయ పద్ధతిలో పశువుల పాక ఏర్పాటుచేసి దానికి స్టార్ వేలాడదీశారు.మరో పక్కన పెద్ద సైజు క్రిస్మస్ ట్రీని ఏర్పాటుచేసి దానిని శాంత క్లాజ్ బొమ్మలను, బెల్స్, స్టార్స్,గ్రీటింగ్‌కార్డ్స్ రంగురంగుల బాల్స్‌తో అందంగా అలంకరించారు. చర్చిలోని విశాలమైన హాలును రంగురంగుల మెరుపు కాగితాలు, బెలూన్‌లు, స్టార్లతో శోభాయమానంగా అలంకరించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భారీ ఎత్తున భక్తులు మెదక్ చర్చికి తరలి వచ్చారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 500 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు మహా దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి ప్రధాన గేటు ముందు కేక్ కట్‌చేసి క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో చర్చి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గత సంవత్సరం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలుచేసి రూ. 29 కోట్లు మంజూరు చేశాడని గుర్తుచేశారు. మహా దేవాలయాన్ని సుందరీకరించడానికి వివిధ పనులు జరుగుతున్నాయన్నారు.మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్‌రెడ్డి క్రిస్మస్‌వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**సదాశివపేట,డిసెంబరు 25 (ప్రభాతవార్త):** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం శుక్రవారం నిర్వహించే అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొనాలని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి గురువారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఆహ్వానపత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్ స్వామి, డాకుర్ అశోక్ స్వామి,పట్టణ పద్మశాలి సేవా సమాజం అధ్యక్షులు మేకల జనార్దన్,మాజీ అధ్యక్షులు అంబటి విశ్వనాథం,చిక్కుల మల్లేశం, కొండాపూర్ విటల్,పని కృష్ణ,జి. కృష్ణ. సున్నం రాము స్వామి తదితరులు పాల్గొన్నారు.



మహాపడి పూజకు ఆహ్వానం పత్రికను అందజేస్తున్న దృశ్యం

# ప్రత్యేక యాప్‌తో రైతులు ఇక బేఫికర్..

*** ఎరువుల కోసం వేచి చూడాల్సిన పనేలేదు *ఇంటి నుంచే బుక్ చేసుకొనే అవకాశం *యాప్‌ను అందుబాటులోకి తెస్తున్న సర్కారు**

**టేక్మాల్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** రైతులు ఎరువుల కోసం క్యూకట్టాల్సిన అసవరం లేదు. రోజుల తరబడి వేచి చూడాల్సిన పనిలేదు. పంటలకు అవసరమయ్యే ఎరువులను ఇంటినుంచే బుక్ చేసుకొనే సౌలభ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోంది. ఇందుకు ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఈ యాసంగి నుంచే ఈ విధానం అమల్లోకి రానుంది. రైతులు సాగు చేసే విస్తీర్ణాన్ని బట్టి ఎరువులను యాప్ ద్వారా బుక్ చేసుకొనే అవకాశం కల్పిస్తున్నారు. పంటలనుబట్టి ఎకరానికి ఎరువుల బస్తాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. వీటిలో ఒక ఎకరం నుంచి రెండు ఎకరాల్లో సాగు చేసే వారికి రెండు దఫాల్లో ఎరువులను సరఫరా చేయనున్నారు. 5 నుంచి 20 ఎకరాల్లో సాగుచేసేవారికి మూడు దఫాల్లో, 20 ఎకరాల పైన సాగుచేసేవారికి నాలుగు దఫాలుగా ఎరువులు అందించనున్నారు. అవసరం ఉన్న రైతులు విడతల వారీగా యాప్‌లో బుక్‌చేసుకున్న తర్వాత సంబంధిత ఫర్టిలైజర్ నిర్వాహకుడికి లాగిన్ తెలిపిన వెంటనే కావాల్సిన ఎరువులు ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. ప్లేస్టోర్ ద్వారా ఈ ప్రత్యేకయాప్‌ను రైతులు డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎక్కడెంత నిల్వ ఉందో తెలుసుకోవచ్చు.




ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఈ యాప్ ఎరువుల నిల్వ ఎక్కడెంత ఉందో ఇట్టే తెలుసుకునే వీలును కల్పించారు. రైతులు సమీపంలోని డీలర్ వద్దే కాకుండా జిల్లాలోని ఇతర పాయింట్లలోనూ యూరియా నిల్వలను తెలుసుకోవచ్చు. రైతులు ఇక బేఫికర్ అవసరమైన యూరియా బస్తాలను అనుకూలమైన డీలర్ వద్ద ముందే బుక్ చేసుకునే వీలుంటుంది. కౌలు, పోడుదారులకూ వెసులుబాటే కౌలు, పోడు పట్టాలు పొందిన రైతులు సైతం సేవలు అందేలా సర్కారు ఈ యాప్ రూపొందించారు.

**యాప్‌తో రైతులకు ఇబ్బందులుండవు**

**సహాయ వ్యవసాయ సంచాలకులు రాంప్రసాద్**

ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌ను రైతులు వినియోగించుకుంటే ఇక ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఎరువుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పెద్ద శంకరంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు రాంప్రసాద్ అన్నారు. యాప్‌పై ఫర్టిలైజర్ నిర్వాహకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. త్వరలో రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. భూమి విస్తీర్ణాన్ని బట్టి బుక్ చేసుకుంటే ఎకరానికి మూడు బస్తాల చొప్పున తీసుకోవచ్చు. దశలవారీగా కావాల్సిన స్టాకు అందుబాటులోకి తెస్తున్నాం. యూరియా కోసం రైతులు వేచి చూడాల్సి పనిఉండదు. అవసరమున్న రైతులు బుక్ చేసుకుంటే సరిపోతుంది.ఈ యాప్‌ను రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.యాప్‌పై రైతులకు ఎలాంటి సందేహాలున్నా దగ్గరలో ఉన్న మండలాల వ్యవసాయాధికారులను సంప్రదించాలన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న హరీష్‌రావు

## ఏసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఏసుప్రభువు ప్రపంచానికి మంచి సందేశాన్ని అందించారని.. ప్రేమాభావాన్ని, సేవాతత్పరతను, క్షమాగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఈ పవిత్ర మాసంలో ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది క్రిస్టియన్‌లు క్రిస్మస్ పండుగ ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్క రికీ లభించాలని అందరూ సంతోషంగా ఉండాల న్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ అన్ని మతాలను గౌరవించారని క్రిస్మస్ కిట్టు, బతుకమ్మ చీరెలు, రంజాన్ తోపాలను అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ క్రిస్మస్ కిట్టు అందించలే దన్నారు. కార్యక్రమంలో చర్చిఫాదర్‌లు, బిఆర్ఎస్ నాయకులు,క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి,బిసివై నాయకులు**

సిద్దిపేట అర్బన్ మండల మిట్టపల్లి గ్రామానికి చెందిన బిజెపి, బిసివై పార్టీలకు చెందిన నాయ కులు గురువారం హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పెద్దలింగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన బట్టు భాస్కర్‌రెడ్డి, పాలక వర్గాన్ని మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్‌రావు క్యాంపు కార్యాలయంలో అభినందించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ నీళ్లు లేని ప్రాంతానికి గోదావరిజలాలు తెచ్చిన ఘనత కెసిఆర్‌దేనన్నారు. 24 గంటలు కరెంటు ఇస్తానని చెప్పి సగం కరెంటే ఇస్తున్నారని తెలిపారు. కాగా సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామ ఉపసర్పంచ్ నరేందర్ హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.

**27న సునీతారెడ్డి ఆధ్వర్యంలో**

## నర్సాపూర్ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ఎదుట నిరసన

**నర్సాపూర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**

ఈనెల 27న నర్సాపూర్‌లో డబుల్ బెడ్‌రూమ్‌లు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు నర్సాపూర్ డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద పెద్దఎత్తున నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నర్సాపూర్‌లో పేదలకు పంపిణీ చేయకుండా నిలిపివేసిన డబుల్ బెడ్రూంలను వెంటనే అర్హులైన పేదలకు పంపిణీ చేయాలనీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్‌గౌడ్ కోరారు.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**కల్హేర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** వివాహం జరిగి 12 ఏళ్లు గడుస్తున్నా సంతానం కలగడంలేదని మండలపరిధిలోని కొత్తచెరువు తండాకు చెందిన దేవసోత్ రూప్‌సింగ్(30) బుధవారం రాత్రి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ కథనం ప్రకారం... దేవసోత్ రూప్‌సింగ్ అదే తాండకు చెందిన విస్లావత్ రాములు కుమార్తె కవితను వివాహం చేసుకుని ఇల్లరికం వెళ్లాడు. ఏళ్లు గడుస్తున్నా పిల్లలు పుట్టడం లేదని మానసికంగా బాధపడుతూ మద్యానికి బానిసై జీవితంపై విరక్తిచెంది బుధవారం రాత్రికి పొలంవద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడి సోదరుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## దళితుడి ఇంటిని ధ్వంసం చేసిన ఆరుగురిపై కేసు నమోదు : డిఎస్పి సైదానాయక్

**జహీరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** కోహీర్ మండల పరిధిలోని సజ్జాపూర్‌లో బేగరి రాములు ఇంటిని ధ్వంసం చేసిన గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు డిఎస్పి సైదానాయక్ తెలిపారు. డిఎస్పి కథనం ప్రకారం... బాధితుడు బేగరి రాములు ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు సంఘటనలో విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని డిఎస్పి పేర్కొన్నారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్థులు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

**-ముగ్గురు వ్యాపారులపై కేసులు నమోదు**

**జహీరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారితోపాటు పట్టణంలోని ఇతర రోడ్లను, ఫూట్‌పాత్‌లను ఆక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కె వినయ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని చాపల మార్కెట్ వైపుకు వెళ్లే దారిలో ముత్తుట్ ఫైనాన్స్, యూనియన్ బ్యాంక్ ముందర వాహనాల రద్దీ ప్రదేశంలో ముగ్గురు వ్యాపారులు కూరగాయల బండ్లను రోడ్డుపై పెట్టి వ్యాపారం చేస్తుండటంతో వాహన చోదకులకు, పాదచారులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ముగ్గురు వ్యాపారులపై కేసులు నమోదు చేశామన్నారు. పట్టణంలోని రద్దీ ప్రాంతాల్లో, రోడ్లపై కూరగాయలు, పండ్లు, ఇతర సామాగ్రిని అమ్ముకుంటూ ప్రాదచారులకు, వాహన చోదకులకు ఇబ్బందు కలిగేలా వ్యాపారాలు చేయకూడదని సూచించారు.



రోడ్లపై ఫుట్‌పాత్‌ను తొలగిస్తున్న ఎస్ఐ వినయ్‌కుమార్

## పార్క్‌ను సందర్శించిన కొలన్ శ్రీనివాసరెడ్డి



శ్రీనివాసరెడ్డికి పలు సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న వాకర్స్

**నిజాంపేట్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

బందారి లే ఔట్ కాలనీలోని శ్రీ రాములకుంట పార్క్‌లో బందారి లే ఔట్ కాలనీ అసోసియేషన్ కమిటీ, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మార్నింగ్ వాక్‌కి నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథి గా హాజరై పార్క్‌లోని వాకర్స్ అందరితో ఇష్టా గోష్టిలో పాల్గొన్నారు. పార్క్ మొత్తం వాకర్స్‌తో కలిసి నడిచి వాకర్స్ చెప్పిన ప్రతి సమస్యని సావధానంగా విన్నారు. అనంతరం ఆయన స్పందిస్తూ పార్క్‌లోని మొత్తం సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బందారి లే ఔట్ కాలనీ అసోసియేషన్ కమిటీ తరుపున వాకర్స్ యొక్క సమస్య ల పై వినతి పత్రం అందించడం జరిగింది .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు టేకులు ప్రవీణ్ రెడ్డి , బందారి లే ఔట్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాసు బాబు , పితాని శ్రీనివాస్ , హరి బాబు , బాలాజీ , మాజీ ఎయిర్ ఫోర్స్ అధికారి ప్రసాద్ , బందారి లే ఔట్ కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఆరోగ్యంతో పాటు అభివృద్ధి ముఖ్యం : కిషోర్ రెడ్డి



శిబిరాన్ని పరిశీలిస్తున్న కిషోర్ రెడ్డి

**దుండిగల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

ప్రజల ఆరోగ్యంతో పాటు అభివృద్ధి కూడా ముఖ్యమని బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ రెడ్డి తెలియజేశారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండి మైసమ్మ 294 సర్కిల్ సాయి పూజ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 16వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యంతో పాటు బస్తీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడమే నా లక్ష్యమని అన్నారు. త్వరలో బస్తి బాట పేరుతో నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బస్తీలలో పర్యటించడం జరుగుతుందన్నారు. బికేఆర్ ఫౌండేషన్‌కు సహకరిస్తున్న హాస్పటల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కావలి గణేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఫాతిమా, భాస్కర్, కాసిం భాయ్, మూసిం భాయ్, గజేంద్ర, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ త్యాగ భావాలను మనకు బోధిస్తుంది : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద

**జీడిమెట్ల, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, శాంతి, త్యాగ భావాలను మనకు బోధిస్తుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం 125 గాజులరామారం డివిజన్ మహదేవపురంలోని భారత్ ఫంక్షన్ హాల్ నందు ప్రేయర్ పవర్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాకబ్, సంఘ సభ్యులు పెంటయ్య, గిరి ప్రసాద్, నర్సింహా, పాక్స్ మాజీ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, సుంకరి చందు, నాగేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, బోయిని మహేష్, అఖిల్, ప్రసాద్, శివ నాయక్, మోసిన్, జునైద్, ఆసిఫ్, వాహీద్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలే మన సంస్కృతిని కాపాడే పట్టుకొమ్మలు : కొమిరిశెట్టి సాయిబాబా



ముగ్గులపోటీల్లో విజేతలకు బహుమతులను అందిస్తున్న రామస్వామియాదవ్ తదితరులు

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

పండుగలే మన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడే పట్టుగొమ్మలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నేత, కొమరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని దాదాపు 35 కాలనీల్లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రతి కాలనీలో పోటీలల్లో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ, తృతీయ,5 ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. దీనిలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీనగర్ కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ మాట్లాడుతూ.. పరిశుభ్రత,ఆరోగ్యం, అలంకరణల సమ్మేళనమే ముగ్గులన్నారు. ఈపోటీలతో మహిళలల్లో ఉన్న సృజనాత్మక శక్తి పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతల ఎంపికలో విజయలక్ష్మి,రమ్యలు న్యాయనిర్ణేతలుగా వ్యహరించారు. ఈ పోటీల్లో పలువురు మహిళలు తమ ముగ్గులతో అలంరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు కుమారి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చీదర్ల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



ఫిల్మ్‌నగర్ పటేల్ నగర్ బస్తీ ఇమాన్యుల్ చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడకల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేష్.



జేహెచ్‌పీఎస్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



మారుతీ నగర్‌లో థామస్కస్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ విజయారెడ్డి.



సీఆర్‌పీఎఫ్‌లోని చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న మహిళలు



1వ వార్డు బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు



ఎల్లమ్మబండలోని శ్రీ గోధా కృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



కేజేఆర్ గార్డెన్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రిస్టియన్లు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాస్టర్ జి.ప్రభు కిరణ్,చర్చి పెద్దలు



క్రిస్మస్ కేకును కట్‌చేస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్,క్రైస్తవ సోదరులు



:లాలపెట్ లోని లోగోస్ గాస్పల్ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి,

# సమాజానికి క్రీస్తుబోధనలు ఆదర్శం

**ఫిల్మ్‌నగర్‌లో**

**జూబ్లీహిల్స్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఫిల్మ్‌నగర్ పటేల్ నగర్ బస్తీకి చెందిన ఇమాన్యుల్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్లండ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చ్‌లో కేక్ కట్ చేసి క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ప్రతి పేద క్రిస్టియన్ కుటుంబానికి క్రిస్మస్ కానుకలు అందేలా చూస్తామని కార్పొరేటర్ వెంకటేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షామా మినిస్ట్రీ అధ్యక్షులు పీటర్, చర్చ్ పాస్టర్ కృపారావు తదితరులు పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో సంతోషోత్సాహాలతో కొనసాగాయి.

**జేహెచ్‌పీఎస్‌లో**

జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్(జేహెచ్‌పీఎస్)లో జాతీయ గణిత దినోత్సవం, క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ కార్యక్రమాలు, ప్రదర్శనలు, పండుగ ఉత్సాహంతో కూడిన వేడుకలు నిర్వహించారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. విద్యార్థులకు క్విజ్‌లు, పజిల్‌లు, సమస్య పరిష్కార సవాళ్లతో సహా వివిధ గణిత పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్మస్ అర్థాన్ని తెలిపే ఆకర్షణీయమైన నాటకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ పి. కాంచన వల్లి మాట్లాడుతూ గణితంలో తార్కిక ఆలోచన, ఖచ్చితత్వం ప్రాముఖ్యతను వివరించారు.

**ఖైరతాబాద్ డివిజన్ మారుతీ నగర్‌లో**

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ మారుతీ నగర్‌లో థామస్కస్ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు. అక్కడ నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ ఏ.ఆర్. పాల్ కరుణాకర్, సుజంధర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు

**పాతబస్తీలో**

**చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** పాతబస్తీలోని క్రైస్తవులు గురువారం క్రిస్మస్ పండుగను సాంప్రదాయబద్ధంగా భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. సమీపంలోని చర్చిలకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసును కీర్తిసు భక్తిగీతాలు, భజనలను ఆలపించారు. తమ ఇళ్లను, చర్చిలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో, నక్షత్ర విద్యు ల్లతలో అలంకరించారు. చాంద్రాయణగుట్ట సీఆర్‌పీఎఫ్, హషాబాద్, రక్షాపురం, అరుంధతికాలనీ, లాల్‌దర్వాజా బాలాగంజ్ తదితర ప్రాంతాలలోని చర్చిలకు క్రైస్తవ సోదరు లు పెద్ద సంఖ్యలకు వచ్చారు. కొత్త దుస్తులు ధరించి పవిత్ర బైబిల్‌తో హాజరైయ్యారు. మతపెద్దలు, ఫాథర్లు క్రిస్మస్ సందేశాలను వినిపించారు. శాంతి, ప్రేమను, త్యాగం, సేవగుణం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు. బుధవారం అర్ధరాత్రి కేక్ కోసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇళ్లలో రంగు రంగుల కాగితాలు, విద్యుత్ దీపాలు, అలంక రణ వస్తువులతో పశువుల పాకలో బాలా ఏసైయ్యను ఏర్పా టు చేశారు. క్రిస్మస్ ట్రీలతో అలంకరించారు. శాంతాక్లజ్ వేషధారణతో క్రిస్మస్ తాతాలు ఆకట్టుకున్నారు. చిన్నారు లకు మిఠాయిలు పంచిపెట్టారు.

**బాపూజీ నగర్ బాప్టిస్ట్‌చర్చిలో**

**కంటోన్మెంట్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని గురువారం కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్ బాప్టిస్ట్‌చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్లు జాన్ విక్టర్, దినకర్, జీవరత్నం,నాగేశ్వర్‌రావ్, మూర్తిలతో పాటు మత పెద్దలు పాల్గొన్నారు.

**కేజేఆర్ గార్డెన్‌లో**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ కేజేఆర్ గార్డెన్‌లో నిర్వహించిన లైఫ్ చేంజింగ్ రివైవల్‌నచర్చిలో వేలాది మంది క్రిస్టియన్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రభువైన ఏయేసు క్రీస్తూ జన్మదినాన్ని విశ్వాంతో,సంతోషంతో అనందంగా జరుపుకున్నారు రివైవల్ చర్చి స్థాపనకులు,ప్రధాన ఫాస్టర్ పి.జె.స్టీఫెన్ పాల్ నాయకత్వంలో యేసు క్రీస్తూ జన్మదినం దైవిక ప్రాముఖ్యత గురించి వివరించారు.

**గోదాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో**

**కూకట్‌పల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** క్రిస్మస్ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని శ్రీ గోధా కృష్ణ ఫంక్షన్ హాల్లో గాడ్స్ టెంపుల్ చర్చ్ నిర్వాహకు లు పాస్టర్ ఎం.వి థామస్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్య అథితులుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్టియన్ సోదరి సోదరిమనులకు మెర్రి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఫలక్‌నుమా అంబేద్కర్‌నగర్‌లో**

**చార్మినార్,డిసెంబరు 25 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి.క్రిస్మస్ సందర్భంగా చర్చిలను అందంగా అలంకరించారు. ఫలక్‌నుమా బాప్టిస్ట్ చర్చి,అంబేద్కర్ నగర్,దూద్ బౌలితో పాటు పలు ప్రాంతాలలోని చర్చిలలో క్రిస్టియన్లు ప్రార్థనలు నిర్వహించారు.ఫలక్‌నుమా అంబేద్కర్‌నగర్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాస్టర్ జి.ప్రభుకిరణ్ మాట్లాడుతూ క్రిస్మస్ మహా సంతోషకరమైన దినం అని తెలిపారు.ఏసు ప్రభువు పాపులను రక్షించుటకు ఈ లోకంలో రక్షకుడుగా జన్మించారని ఆయన తెలియజేశారు.ఏసు క్రీస్తు జననం,క్రిస్మస్ పండుగ యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను గురించి ఆయన వివరించారు.కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎన్. దుర్గయ్య, సలహాదారులు ఎస్.ప్రకాష్, బి,సువార్తమ్మ, అధ్యక్షులు జి.శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఏ.జాన్సన్,చర్చిపెద్దలు పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి డివిజన్‌లో**

**శేరిలింగంపల్లి,,డిసెంబర్ 25 ప్రభాతవార్త :** సమాజానికి క్రీస్తుబోధనలు ఆదర్శదాయకమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్‌లోని పలు చర్చిల్లో జరిగిన పర్వదిన వేడుకలను స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ హాజరై క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి ఏసుక్రీస్తు ప్రార్థనల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ. ఏసుక్రీస్తు భౌతికంగా లేకపోయినా సమాజానికి సంబందించి ఆయన చేసిన బోధనలు, ఆశయాల అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ డేనియల్, ఫాస్టర్ జ్యోతి ప్రకాశ్,పాస్టర్ పాల్, పాస్టర్ శ్రీనివాస్, పాస్టర్ మోషే,పాస్టర్ ప్రభుదాస్,పాస్టర్ మోహన్,శేరిలింగంపల్లి డవలప్‌మెంట్ ప్రెసిడెంట్ గడ్డం రవియాదవ్,వార్డు సభ్యులు శ్రీకళ,మహిళలు బాగ్యలక్ష్మీ,జయ,కుమారి,లక్ష్మీ, కళ్యాణి,రమేశ్,సుధాకర్,సందీప్,ప్రవీణ్, వినయ్, ఆయాకాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

**లోగోస్ గాస్పల్ చర్చ్‌లో**

**తార్నాక, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని తార్నాక,లాలపెట్ లోని లోగోస్ గాస్పల్ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ప్రార్థనలో పాల్గొని, క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు, "మేరీ క్రిస్మస్" శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిసిలు రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలి : రామచందర్‌యాదవ్

**బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా కోటగిరి మారుతి నియామకం**

**శేరిలింగంపల్లి,,డిసెంబర్ 25 ప్రభాతవార్త**

బీసీలకు రాజ్యాధికారం దిశగా యువతరం ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక నూతన కార్యవర్గ సమావేశం శేరిలింగంపల్లి నియోజక వర్గంలో జరిగింది. బీసీ ఐక్యవేదిక కొత్త కార్యవర్గ నిర్మాణం నియామకంలో భాగంగా కోటగిరి మారుతికి నియామక పత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా భేరి రామచందర్‌యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం బీసీ నినాదంతో ఉద్యమాలు జరుగుతున్నాయని, ఓటుహక్కుతో బీసీలంతా ఏకమై రాజ్యాధికారం దిశగా పయనించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు సేవచేస్తూ రాజా ్యధికారం దిశగా ఉద ్యమరూపం,పోరాటంలో పాల్గొని కులసంఘాలను, కార్యకర్తలను, పెద్దలందరినీ, ముఖ్యంగా మహిళలను, యువతను సమీకరించి జిల్లా, రాష్ట్ర కార్యవర్గాలను బలోపేతం చేస్తూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈ నెల 26వ తేదిన గోపన్‌పల్లిలో జరిగే బీసీ ఐక ్యవేదిక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.బీసీ ఉద్యమంలో భాగంగా ప్రత్యక్ష పోరాటంలో భాగస్వామ్యవహించేందుకు ముందుకు వచ్చిన వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే సురేందర్‌ను రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షుడిగా నియమించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు అర్కే సాయన్న ముదిరాజ్, రాజు, సత్యనారాయణ,వడ్డెర రాజు,దుర్గ ప్రసాద్, శివకుమార్,క్రాంతిముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా మారుతికి నియామకపత్రాన్ని అందిస్తున్న బీసీ రాష్ట్ర నేతలు

## సొంత నిధులతో పైప్‌లైన్ వేయించిన రాజేందర్‌రెడ్డి

**నార్సింగి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు తన సొంత డబ్బులతో మంచినీటి పైప్‌లైన్‌ను వేయించారు. మంచినీటి ఇబ్బందులు ఉన్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని ఇంద్రానగర్ కాలనీ వాసులు రాజేందర్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో కలిగే సంతృప్తి అనంతమైందన్నారు. రాజకీయంలోకి వచ్చిందే ప్రజలకు సేవ చేసేందుకని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో బండ్లగూడ కార్పొరేషన్ అభివృద్ధికి వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. ముఖ్యంగా మౌళిక వసతులైన తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాలు, రోడ్లు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు తదితర పనులను చేయించామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చొరవతోనే బండ్లగూడ కార్పొరేషన్‌ను రాజధానికి ధీటుగా అభివృద్ధి చేశామని వివరించారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటానని, ఏ సమస్య వచ్చినా వెంటనే నన్ను సంప్రదించాలని రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకుడు గణేష్, డి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రానగర్ కాలనీలో సొంత డబ్బులతో మంచినీటి పైప్‌లైన్ పనులను వేయిస్తున్న బండ్లగూడ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

## అసెంబ్లీలో సదా లక్ష్మి విగ్రహం ఏర్పాటు చేయాలి

**: హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**

**ముషీరాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** మంత్రిగా, స్పీకర్‌గా సేవలు అందించిన టి.ఎస్.సదాలక్ష్మి విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటుచేసి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టీఎస్ సదాలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంశతిలక్ ఆధ్వర్యంలో టీఎస్ సదాలక్ష్మి 97వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిధులుగా ఐఆర్‌టిఎస్ మాజీ అధికారి భరత్ భూషణ్‌తో కలసి హాజరై నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో దత్తాత్రేయ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధురాలు, తెలంగాణ తొలితరం ఉద్యమకారిణి, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, స్పీకర్‌గా సేవలు అందించిన సదాలక్ష్మికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేసిన సదాలక్ష్మి తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని కొనియాడారు. ఆమె విగ్రహం ధర్నాచౌక్‌లో ఏర్పాటుచేస్తామని, శంఖుస్థాపన కూడా చేశారని, కానీ నేటి వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. త్వరలో అసెంబ్లీలో కానీ, ధర్నాచౌక్‌లో కానీ సదాలక్ష్మి విగ్రహం ఏర్పాటుచేయాలని, ఆమె జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని, వీటిపై ముఖ్యమంత్రితో కూడా చర్చించి, అమలయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ వంశతిలక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సదాలక్ష్మి విగ్రహం ఏర్పాటుచేయాలని, లేనిపక్షం ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, ఎంఆర్‌పీఎస్ నాయకులు లింగస్వామి, స్థానిక బీజేపీ నాయకులు, టి.ఎస్. సదాలక్ష్మి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే ముఠాగోపాల్





మదర్ లాండ్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు అలీ బాయ్ నుసన్మానిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

**చిక్కడపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త**

సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మదర్ లాండ్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు అలీ బాయ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని అమ్మవారి గుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ లో హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అలీ బాయ్ ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్ ముదిరాజ్, మన్నే దామోదర్ రెడ్డి, మీడియా ఇన్చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, ఎం. రాకేశ్, శ్రీధర్రెడ్డి, సొసైటీ సభ్యులు రాంనగర్ శ్రీను, కే.శ్రీను, మల్లేశ్ మాదిగ, దలీప్,యాసీన్, శ్రీమన్నారాయణ, నావజ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ యధావిధిగా కొనసాగించాలి



ప్రసంగిస్తున్న డెవలప్ మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

**చిక్కడపల్లి డిసెంబర్ 24 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ యధావిధిగా కొనసాగించాలని వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేసారు. గురువారం చిక్కడపల్లి లోని సంఘం కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ పేదలకు. దివ్యంగులకు కేంద్ర ప్రభుత్వం వికత్ భారత్ రోజుగర్ అజివిక మిషన్ గ్రామీన్ చట్టాన్ని తీసుకువచ్చిందని, తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ పథకం అమలు చేయడం ద్వారా వేలాది దివ్యంగుల ఉపాధి అవకాశం లభిస్తుందని, ఇవ్వాలని, ఆర్పీ డబ్ల్యూడీ చట్టం 2016 ప్రకారంగా సకలాంగుల సమాన స్థాయి దివ్యంగులకు తమ న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం అధికారులు మంత్రులకు విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వం కనుక స్పందించకపోతే దరిద్ర నిరుపేదల రేఖకు తీవ్వమైన నష్టం జరుగుతుందని, తక్షణమే దివ్యంగుల, నిరుపేద వ్యవసాయ కూలీలనను కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## అద్భుతంగా సాగిన దశావతారాల నృత్య ప్రదర్శన



దశావతారాల నృత్య ప్రదర్శనను నిర్వహించిన చిన్నారులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి డిసెంబర్ 24 (ప్రభాతవార్త ) :** చిన్నారులు నిర్వహించిన దశావతారాల నృత్య ప్రదర్శన ఆహుతులైన ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసింది. గురువారం కింగ్ ఐ – ది ప్రీ స్కూల్ తొమ్మిదవ వార్షికోత్సవ కార్యక్రమం గురువారం జరిగింది. స్కూల్ డైరెక్టర్ సందీప్ కుమార్ పిన్నకయ, చైర్‌పర్సన్ అనురాధ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు వైష్ణవి, కిరణ్ మై, పుష్ప, నాగలక్ష్మి , కోరియోగ్రాఫర్ ఎం.జె. సిద్ధు తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు దశావతారాల నృత్య ప్రదర్శనను నిర్వహించడంతో పాటు చక్ దే ఇండియా, డిస్కో డాన్స్, షేకీ షేకీ వంటి నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. ఈ వేడుకకు విద్యార్థులుగా శ్రేష్టా దుర్గం, నీవ్, గౌరి అనేకమంది చిన్నారులు పాల్గొనగా, పరశురాం అవతారం, నరసింహ స్వామి అవతారం విశేషంగా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు సాయి ప్రసన్న, శ్రీకాంత్, పూజ, అభిషేక్, రాహుల బజాజ్, నికిత, మరియు పెద్దలు శంకర్రావు, విజయలక్ష్మి, సోమనాథ్ గౌడ్, శశిరేఖ అనేకమంది అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు 500 పైన హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో చిన్నారులందరికీ మెమొంటోలు అందజేయడం జరిగింది.

## 27న బిసిల అత్యవసర సమావేశం





సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

**సైఫాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా బిసిలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్‌ల హామీని ఎగరగొట్టాలనే ఉద్దేశంతోనే అసెంబ్లీ సమావేశాల్లో జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికల అంశాన్ని ఏజెండాలోకి తెచ్చాయని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. ఈ కుట్రను ప్రతిఘటించేందుకు, 42 శాతం రిజర్వేషన్‌లు కాపాడుకునేందుకు ఈ నెల 27న కాచిగూడలోని అభినందన్ గ్రాండ్‌లో అన్ని రాజకీయ పార్టీలు, బిసి సంఘాలు, కుల సంఘాల నాయకులతో అత్యవసరంగా సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. గురువారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సమావేశంలో స్థానిక సంస్థల సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, ఎంపిటిసి, జెడ్‌పిటిసి, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఛైర్మన్లు, మేయర్లుపైన, అలాగే విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీపై చర్చిండం జరుగుతుందన్నారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఈటల రాజేందర్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనసభలో ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, మాజీ మంత్రులు కమలాకర్, వి.శ్రీనివాస్‌గౌడ్, వి.హనుమంతరావు, బిసి నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్, విజిఆర్ నారగోని, డాక్టర్ పి.వినయ్‌కుమార్, జస్టీస్ ఈశ్వరయ్య, జస్టీస్ బి.చంద్రయ్య, రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు చిరంజీవులు, జగన్మోహన్, బాల్‌రాజ్‌గౌడ్, ఉద్యమకారులు, మేధావులు తదితరులు పాల్గొంటారని ఆయన చెప్పారు. విలేకరుల సమావేశంలో కోలా జనార్ధన్, నాగుల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు



గౌడ ప్రజాప్రతినిధులను సత్కరిస్తున్న దృశ్యం

## గౌడ ప్రజాప్రతినిధులకు సన్మానం

**కొమురవెల్లి, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా గెలుపొందిన గౌడ కులస్తులను సంఘం మండల అధ్యక్షుడు మెరుగు కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో గురువారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షుడు మెరుగు కృష్ణగౌడ్ మాట్లాడుతూ మండలంలో గౌడ కులంనుంచి నలుగురు సర్పంచ్ అభ్యర్థులుగా పోటీచేయగా ముగ్గురు విజయం సాధించారని అన్నారు. అలాగే 11 మంది వార్డు సభ్యులుగా గెలుపొందారని పేర్కొన్నారు. రాబోయే ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల్లో పార్టీ ఏదైనా గౌడ కుల సత్తాచాటలన్నారు. మాజీ పిఎసిఎస్ చైర్మన్ కృష్ణగౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ముత్యం నరసింహులు, స్వామి, శ్రీనివాస్, గురువయ్య, మల్లేశం, రాజు, విజయ్‌కుమార్, నరేష్, కన్నయ్య, నాగరాజు, యాదగిరి, గౌడ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలి

### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించి ఆయన చూపిన బాటలో పయనించాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. గురువారం పెద్దచింతకుంట గ్రామంలో క్రిస్టమస్ వేడుకలను పురస్కరించుకొని లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చి వ్యవస్థాపకులు హనోక్ కృష్ణ హెప్సిబా(రేణుక)ల ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీతరెడ్డి హాజరుకాగా పెద్దచింతకుంట సర్పంచ్ గుండె శివకుమార్, ఉప సర్పంచ్ కుమ్మరి అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే సునీతాండ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పత్రాల ప్రభుగౌడ్, విజయ్‌గౌడ్, అడ్వకేట్ సత్యనారాయణ, చోటే మియా, కదారి నాగరాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



హుస్నాబాద్‌లో క్రిస్టమస్ వేడుకల దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలతోపాటు అన్ని గ్రామాలలో గురువారం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చిలలో క్రైస్తవులు కేకులు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు ఉదయం నుండే పాటలు పాడుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ నేపధ్యంలో హుస్నాబాద్‌లోని బేతేలు ప్రార్థన మందిరంలో వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ప్రార్థన మందిరంలోకి పెద్ద ఎత్తున చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్టమస్ పాటలకు చిన్న పిల్లలు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పాస్టర్ ఇజ్రాయిల్‌తో పాటు సంఘ పెద్దలు ఉన్నారు.

## కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం దంపతులకు సన్మానం



కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం దంపతును సత్కారిస్తున్న హరీష్‌రావు

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం దంపతులను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు స్వగృహంలో కలిసి గురువారం శాలువాతో సత్కారించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పూజల వెంకటేశ్వర్లు(చిన్నా), ఎడ్ల సోమిరెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో రక్షితగౌడ్ భరతనాట్యం

**నర్సాపూర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాదులోని రవీంద్ర భారతిలో భాషా సంస్కృతి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నర్సాపూర్ పట్టణానికి చెందిన దుర్గప్ప గారి రక్షిత గౌడ్ భరతనాట్య ప్రదర్శన ఇచ్చారు. ఈ భరతనాట్య ప్రదర్శనలో అరుదైన ప్రతిభ చూపి అందరి మన్ననలు ప్రశంసలను అందుకున్నారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ అనసూయ దంపతుల కూతురు రక్షితగౌడ్ భరతనాట్యంలో మంచి ప్రావీణ్యత సంపాదించుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవీంద్రభారతిలో నిర్వహించిన భరతనాట్య సంస్కృతి కళావేదికపై ఈ ప్రదర్శనను ప్రదర్శించే అవకాశం లభించింది. దీంతో రవీంద్రభారతిలో రక్షితగౌడ్ భరతనాట్య ప్రదర్శన చేసి అందరి మన్ననలు పొందారు. అంతేగాక రక్షిత గౌడ్ వారణాసి కాశీలో నిర్వహించిన ఒక సాంస్కృతిక భరతనాట్య కళా ప్రదర్శన కార్యక్రమంలో సైతం పాల్గొని అందరిప్రశంసలు అందుకున్నారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన రక్షిత గౌడ్ భరతనాట్యంలో ప్రతిభ చూపి అందరి మన్ననలు పొందడం పట్ల పట్టణ ప్రజలు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు




రవీంద్ర భారతిలో భరతనాట్యం రక్షితగౌడ్ తల్లిదండ్రులు

# జీసస్ ప్రవచనాలు అనుసరణీయం



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



పాస్టర్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



మెథొడిస్ట్ చర్చిలో క్రిస్మస్ కేక్ కట్‌చేస్తున్న దృశ్యం



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవిన్‌రెడ్డి

**మొయినాబాద్‌లో...**

**మొయినాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** లోకరక్షణ కోసమే ఏసుక్రీస్తు జన్మించాడని పాస్టర్ రెవరెండ్ జి.విమల్‌డేవిడ్ అన్నారు. క్రిస్మస్‌పండుగ సందర్భంగా మొయినాబాద్ మున్సిపాలిటీలోని సురంగల్‌లో ఉన్న అబ్రహామ్ వల్లభదాస్ మెమోరియల్ మెథొడిస్ట్ సంఘంలో ఘనంగా క్రిస్మస్‌వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన క్రైస్తవ భక్తులను ఉద్దేశించి వాక్యోపదేశం చేశారు.

**మెథొడిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు...**

సురంగల్ మెథొడిస్ట్ సంఘంలో క్రిస్మస్ సందర్భంగా సురంగల్‌కు చెందిన గడ్డం వెంకట్‌రెడ్డి తన సొంతంగా దాదాపు 80బ్లాంకెట్లను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గడ్డం వెంకట్‌రెడ్డి, చర్చి సెక్రెటరి తిమ్మగళ్ల శేఖర్, ట్రెజర్ చంద్రశేఖర్, బి.శ్రీనివాస్, కొత్తపల్లి విక్రమ్, కమ్మరి యాదగిరిచారి, రామగళ్ల కిష్టయ్య, కర్రోళ్ల సామయ్య, అంత్తయ్య, ధన్‌రాజ్, కన్న, నెమిలిగారి రవి, గోపాల్, ఎర్రోళ్ల అనిల్, రామ్‌చందర్, జంగయ్య, నర్సింహ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**నందిగామలో...**

**నందిగామ, డిసెంబరు 25, ప్రభాతవార్త:** క్రిస్మస్ సందర్భంగా 7వ వార్డ్ సభ్యుడు శివగల్ల సురేష్ ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రార్థనలో పాల్గొని క్రిస్టియన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ సి.నర్సింలు, సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి చంద్రపాల్‌రెడ్డి, వార్డుసభ్యులు శివగల్ల ప్రవీణ్, మమత అగ్గి సురేష్‌గౌడ్, అగ్గి ప్రసాద్, బొమ్మగల నరసింహ, టైలర్ కృష్ణ, నాయకులు సి.కృష్ణ, కుందారం వెంకట్ రెడ్డి, యువనేత బోర్ర ప్రవీణ్‌రెడ్డి, పిట్టల రాములు, అడ్వకేట్ అంజు, పబ్బతి కరుణాకర్, తడకల జంగయ్య, పూర్ణం శ్రీకాంత్, గంగిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో...**

**షాద్‌నగర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఫరూక్‌నగర్ మండలం లింగారెడ్డిగూడా పరిధిలోగల ఎఫ్సీఎన్ ఫౌండేషన్‌లోగల అనాథవృద్ధుల మధ్య ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఎఫ్‌సిఎన్ ఫౌండేషన్ చైర్మన్ గీతథామస్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహమ్మద్ అలీఖాన్‌బాబర్, చెంది తిరుపతిరెడ్డి, బసవమ్మ, లింగారెడ్డిగూడా గ్రామ సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, ఉపసర్పంచ్ అశోక్, ఇబ్రహీం, మల్లేష్‌యాదవ్, వీరేష్ గౌడ్, సీతారాం, తుపాకుల శేఖర్, అంజియాదవ్, బుడ్డ నరసింహ, సుదర్శన్, శీనునాయక్, మహేందర్, శేఖర్, నరసింహ, శ్రీధర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని అన్ని చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**షాబాద్‌లో...**

**షాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** క్రిస్మస్ సందర్భంగా మండలంలోని మరియాపురం, కేశవగూడ, బోనగిరిపల్లి, నాగల్గూడ, షాబాద్, మద్దూర్ తదితరగ్రామాల్లోని ఆయా ప్రార్ధనామందిరాల్లో ఏసు ప్రభువు పుట్టినరోజును క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా చర్చిల్లో ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలుచేసి కేకులు కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పాదర్లు, పాస్టర్లు ఏసు క్రీస్తు మార్గనిర్దేశం భక్తులకు తెలియజేశారు.

**కొత్తూరులో...**

**కొత్తూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:** కొత్తూరు మున్సిపల్ పరిధిలోని ఫాతిమాపూర్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అల్విన్‌రెడ్డి, దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈవేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు మాజీ ఎంపిపి మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి జగన్‌మోహన్‌రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, పాల్గొని చర్చిలో ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ సందర్బంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫాదర్ సొల్మన్‌రెడ్డి, మర్రెడ్డి, సాంసంగ్‌రెడ్డి, యాగారెడ్డి, మదీయాస్‌రెడ్డి, బాల్రెడ్డి, ఇన్నారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, రాజారెడ్డి, జోసఫ్ రెడ్డి, చిన్నపరెడ్డి, జైపాల్‌రెడ్డి, ఆరోగ్యరెడ్డి, కౌన్సిలర్స్ సోమ్లానాయక్, గోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బ్యాగరీ యాదయ్య, మాజీ ఎంపిటిసి జంగగళ్ళ కృష్ణయ్య, సర్పంచ్ శ్రీరాములు, ఉపసర్పంచ్ రాములుగౌడ్, వార్డ్ సభ్యులు బోకుల రాజు, నాయకులు బ్యాంక్ సురేష్, శాంసంన్ రెడ్డి, రాజుగౌడ్, లింగంగౌడ్, చిర్ర రాజు, యువనాయకుడు శివ చారి, సాగర్, అనిల్, దయానంద రెడ్డి, ఫాతిమాపూర్ గ్రామస్థులు పాల్గొన్నారు.



షాబాద్ మండలంలో జరిగిన క్రిస్మస్ వేడుకలు

## నంది వనపర్తిలో విజయోత్సవ ర్యాలీ



ర్యాలీలోపాల్గొన్న సర్పంచ్ విజయ్‌కుమార్, బిజెపి నేతలు, గ్రామస్థులు

**యాచారం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** సమన్వయంతో సమష్టిగా పనిచేసి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నూతన సర్పంచ్ రాయకంటి విజయ్‌కుమార్ అన్నారు. గురువారం యాచారం మండలపరిధిలోని నందివనపర్తిగ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాయకంటీ విజయ్‌కుమార్ బిజెపి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రైతు అభివృద్ధి కోసం పనిచేస్తూ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తనకు అండగా నిలిచి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోస్‌పల్లి ప్రతాప్, పాండరీ గౌడ్, జలంధర్‌రెడ్డి, కొంగళ్ల వెంకట్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సంజీవరెడ్డి, నరెడ్ల వెంకట్‌రెడ్డి, జయందర్‌రెడ్డి, గోగిక రమేష్, సైతాన్ కృష్ణ, సామ సంతోష్, వంగూరు మల్లేష్, వంగూరు సాయి, ముక్తాల మురళీకృష్ణ, చేట్టిమల్ల శ్రీకాంత్, సామ రజనీకాంత్, పంది శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయికి ఘన నివాళి

### -మేడ్చల్‌లో శతజయంతి ఉత్సవాలు

**మేడ్చల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు మేడ్చల్‌లో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మేడ్చల్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు నందారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కాలేరు రామోజి వంజరి, రామన్నగారి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, జిల్లా ప్రధాన కార్యదర్శులు అమరం మోహన్‌రెడ్డి, గోనె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జగన్ గౌడ్, కోశాధికారి శ్రీకాంత్, ఎల్లంపేట మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీధర్ ముదిరాజ్, మేడ్చల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు ప్రేందాస్, వంశీ వంజరి, నాయకులు హరిబాబురెడ్డి, శ్రీరాములు, రాగం అర్జున్, నర్సింగ్‌రావు, కొండం అంజనేయులు, సర్వేశ్వర్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, రామచంద్రారెడ్డి,రాఘవరెడ్డి, బాబు రాజు, హేమలతారెడ్డి, పుష్పరెడ్డి, అనిత, కృష్ణప్రియ, లక్ష్మణ్, ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, భరత్, మహేష్, సాయి సంతోష్, అవినాష్‌చారీ, వంశీరెడ్డి,మహేష్, రథన్ రాథోడ్, కేశవరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామానుజ స్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీ శరగోపముని రామానుజ జీయర్ స్వామి



ఆలయాన్ని సందర్శించిన శ్రీశరగోపముని రామానుజ జీయర్

**మేడ్చల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని గౌడవెల్లిలోని శ్రీరామానుజస్వామి ఆలయాన్ని శరగోపముని రామానుజజీయర్‌స్వామి సందర్శించి సేవాకాలంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణరెడ్డి, శ్రీరాములుయాదవ్, నరేందర్‌చారీ, సుదర్శన్‌రెడ్డి, జగన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌ముదిరాజ్, నరేందర్‌రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, నర్సింహారెడ్డి, నవీన్‌చందర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సింహాలుయాదవ్, కృష్ణయాదవ్, రవిముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాజపేయి సేవలు చిరస్మరణీయం



వాజ్‌పేయికి నివాళులర్పిస్తున్న నాయకులు

**షాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** దేశానికి వాజపేయి చేసిన సేవలు చిరస్మరణీయం అని స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి కూతురు మహేందర్ అన్నారు. మాజీ ప్రధానమంత్రి వాజపేయి జయంతిని పురస్కరించుకొని గురువారం షాబాద్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శేఖర్, విజయ్కుమార్, మహేందర్, రమేష్, సంజీవ, గోపాల్, రాకేష్ గణేష్, శివరాజ్, మల్లిఖార్జున్, పెంటయ్య, రవిగౌడ్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివి

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 25,ప్రభాతవార్త :** దేశానికి స్వర్గీయ మాజీ ప్రధాని వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని బిజెపి పట్టణ అధ్యక్షులు బాసంగారి వెంకట్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం వాజ్‌పేయి జయంతి సందర్భంగా కాంచీట్ చౌరస్తా వద్ద పార్టీ నాయకులతో కలిసి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల్పరించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశం కోసం ధర్మం కోసం జీవించిన మహా వ్యక్తి వాజపేయి అన్నారు. ప్రతిపక్ష నేతగా విదేశీ వ్యవహారాలశాఖ మంత్రిగా,ప్రధానిగా అటల్ బిహారి వాజ్‌పేయి అందించిన సేవలు ఎన్నటికీ మరిచి పోలేమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కాసానిగొట్టు సంతోష్,గుండ్ల జనార్థన్, తోడుపునూరి వెంకటేశం, కెమ్మసారం సంతోష్, బోగి శ్రీనివాస్, బొడ్డు సనీల్, దాబా నరేష్, చెంది సత్యనారాయణ, కనకరాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి అటల్‌జీ

### బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు



మాట్లాడుతున్న శంకర్‌బాబు

**హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** దేశ స్వాతంత్ర్యం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి అటల్ జీ అని బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు అన్నారు. గురువారం మాజీ ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం శంకర్ బాబు మాట్లాడుతూ వాజపేయి తన మాటలతో, వాగ్ధాటితో విపక్ష నాయకులతో హుందాగా మాట్లాడుతూ దేశంపట్ల వారికి ఉన్న నిబద్ధతను తెలియజేశే వారని, ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో భాగస్వాములై జైలుకు వెళ్లి, దేశ స్వాతంత్ర్యం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోనాయకులు కర్ణకంటి నరేష్, వెంకటేష్,రాంప్రసాద్, రాజేందర్ చారీ, లక్ష్మయ్య, అకోజు అరుణ్, బుర్ర రాజు, కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, రవి, శ్రీనివాస్, లక్ష్మణ్ ఉన్నారు.

## ఏసుప్రభు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### కౌన్సిలర్

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ఏసుప్రభు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని 42వ వార్డు కౌన్సిలర్ కాటం శోభరాఘురామ్ అన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా గురువారం 42వ వార్డులోని నిరుపేద క్రైస్తవులకు క్రిస్మస్ కానుకగా బట్టలు పంపిణీ చేశారు. ఏసు ప్రభువు ఎంతో మంచి సందేశాన్ని ప్రపంచానికి అందించారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు పెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని సిటిజన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మంగమ్మతోటలోగల బాలికల వసతిగృహంలో 160 మంది విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా క్లబ్ అధ్యక్షుడు ఎం.ఎస్.రమేష్ మాట్లాడుతూ రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు తగ్గిపోతుండడంతో విద్యార్థులు చలితో ఇబ్బందులు పడుతున్నారని క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యరకమంలో కార్యదర్శి బోరెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చెంది రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి చందా వెంకటేశ్వర్లు, ఈసీ సభ్యులు సూర్య ప్రకాష్, శ్రీకాంత్, క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాగులపల్లి రోడ్డులో కాలుష్య నివారణకు చర్యలు

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచన

-కాలుష్యంపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన బస్తీవాసులు

-ప్రజలు సహకరించాలని కాలుష్యంపై నిర్లక్ష్యం వద్దని హెచ్చరిక



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** షాద్‌నగర్ పట్టణంలోని నాగులపల్లి రోడ్డులో రోజురోజుకూ పెరిగిపోతున్న అనేకరకాలైన కాలుష్యంతో స్థానికప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రత్యేకంగా కలుసుకొని గోడు వెళ్ళబోసుకున్నారు. ఈసందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. కాలనీలకు చెందిన ఎమ్మార్వో నాను, చాకలి శ్రీను, చాకలి యాదయ్య, పరంజ్యోతి, సుజాత, అశోక్, మల్లేష్, అడ్వకేట్ అంజయ్య, రఘు తదితరులు ఎమ్మెల్యేకు పలు విషయాలను వివరించారు. నాగులపల్లి రోడ్డు ప్రాంతంలో ఉన్న నివాస ప్రాంతాల మధ్య కొందరు విచ్చలవిడిగా విద్యుత్ వైర్లను కాల్చి, వాటినుండి తీసిన కాపర్లతో కొందరు వ్యాపారులు చేస్తున్న పనులతో ప్రజలకు పొగ కాలుష్యం ఏర్పడి ఊపిరితిత్తులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఎన్నిసార్లు చెప్పినా వినకుండా విద్యుత్ వైర్లు కాల్చుతున్నారని, ఈ పొగ వల్ల కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. అదేవిధంగా జంతువులకు సంబంధించిన కళేబరాలు, వాటివ్యర్థాలను కూడా ఇళ్లమధ్య చల్లుతున్నారని దీనివల్ల అంటురోగాలు వ్యాపిస్తున్నాయని పారిశుధ్యం లోపించి పరిసరాలు కాలుష్యం అవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా కాలనీల మధ్య ముఖ్యమైన రహదారులకు, సర్వీస్ రోడ్లకు అడ్డంగా ఇబ్బందులు సృష్టిస్తున్నారని వీరిపై చర్యలు చేపట్టాలని బస్తీవాసులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలు అనంతరం ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్ మున్సిపాలిటీలో ప్రభుత్వం పారిశుధ్య చర్యలు ముమ్మరంగా చేపడుతుందని ఎక్కడ పారిశుధ్యం లోపించినా, ఊరుకునే పరిస్థితి ఉండదని ప్రజలుకూడా సహకరించాలని సూచించారు. ప్రజలు కాలుష్యాన్ని నియంత్రించకుండా అగచాట్లకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తర్వాత తీసుకోవాల్సి ఉంటుందని అంతకన్నా ముందు ప్రజలే సహకరించి ఇలాంటివి మానుకోవాలని తప్పకుండా ప్రజలకు మంచి వాతావరణాన్ని కల్పించేలా అధికారులు చర్యలు తీసుకుంటారని వారికి ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.


చౌటకూరు శివారులో ప్రవహిస్తున్న మంజీరా జలాలు

## కలుషితమవుతున్న మంజీరం జలాలు

### -దప్పిక తీర్చని నీరు-పట్టించుకోరు ఎవ్వరూ

**చౌటకూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండలం మీదుగా ప్రవహిస్తున్న మంజీర నది జలాలు నక్కవాగు నీటితో కలుషితమవుతుండటంతో దప్పిక తీర్చుకునే అవకాశం లేక మూగజీవాలు, మనుషులు సతమతమవుతున్నారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం రసాయన పరిశ్రమల నుంచి వ్యర్థ జలాలు నేరుగా నక్కవాగులోకి వదులుతుండటంతో నక్కవాగు నీరు సంగారెడ్డి మండల శివారులోని గౌడిచర్ల వద్ద మంజీర నది జలాల్లో కలుస్తూ నీరు కలుషితమవుతున్నాయి. మంజీర నీరు కలుషితం కావడంతో తాగేందుకు వీలు లేకుండా పోతోంది. వెండికోలు, లింగంపల్లి, కోర్పోలు, సరాఫ్‌పల్లి, చౌటకూరు తదితర గ్రామాల గుండా ప్రవహిస్తున్న మంజీర నీరు ప్రజలు, పశువులు దప్పిక తీర్చుకోలేకపోతున్నాయి. నీరు తాగి పశువులు అనారోగ్యాల బారిన పడుతున్నాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శివంపేట గ్రామ సమీపంలోని బీరు పరిశ్రమ వ్యర్థ జలాలు, సంగారెడ్డి మండలం ఫసల్‌వాది సమీపంలోని గణపతి చక్కెర పరిశ్రమ నుంచి సైతం వ్యర్థ జలాలు మంజీర నదిలోకి నేరుగా వదులుతుండటంతో నీరు కలుషితమై ఉపయోగం లేకుండా పోతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మంజీర నీరు కలుషితం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

## మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : సర్పంచ్


ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ బిరాదర్ దత్తు

**మనూర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మహిళల సంక్షేమానికి, సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని దోసపల్లి సర్పంచ్ బిరాదార్ దత్తు అన్నారు. గురువారం మంల పరిధిలోని దోసపల్లిలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దత్తు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తూ ఆదర్శంగా ఉంటోందన్నారు. కార్యక్రమంలో నారాయణ, అశోక్, సత్యనారాయణ, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు సన్మానం


చేర్యాల వార్డు సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**కంది, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చేర్యాల పంచాయతీ వార్డు సభ్యులు గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా క్యాంప్ కార్యాలయంలో కలుకున్నారు. బిఆర్ఎస్ మద్దతుతో వార్డు సభ్యులుగా ఎన్నికైన వార్డు వారిని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పాయ్‌కు ఘన నివాళి


వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

**అల్లాదుర్గం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్‌బిహారి వాజ్‌పాయ్ 101వ జయంతి వేడుకలను బిజెపినాయకులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని బిజెపి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాజ్‌పాయి దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కాల రాములు, నాయకులు నీలి రమేష్, వడ్ల బాలరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేటలో...**

**పెద్ద శంకరంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పాయ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్ , మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం అటల్‌బిహారీ వాజ్‌పాయి జయంతి పురస్కరించుకొని పెద్దశంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధికి మాజీ దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ ఎంతగానో కృషిచేశారన్నారు. దేశ పటిష్టతకు పునాది వేయడంతో పాటు అన్ని రంగాల్లో భారతదేశం అభివృద్ధి చెందడానికి కృషి చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాలకు ప్రధానమంత్రి గ్రామీణ శాఖ యోజన. స్వర్ణ చతుర్భుజి పథకం ద్వారా ఎన్నో జాతీయ రహదారులను నిర్మించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ. బిజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ. సుకుమార్. సాయి. సురేష్ సుధాకర్ బాగయ్య అంజయ్య వెంకయ్య అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న నేతలు


ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దంపతులు


క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి చంద్రశేఖర్ దంపతులు


మనూర్‌లో క్రిస్మస్ వేడుకలు...


కాశీపూర్‌లో ఎఫ్‌జిపిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో...


ఫెయిత్ టెంప్ చర్చిలో కట్ చేస్తున్న సింధుఆదర్శరెడ్డి


క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ పుష్పనగేష్..


టేక్మాల్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం


గూడూరులో క్రిస్మస్ వేడుకల దృశ్యం


చర్చిలో క్రిస్మస్ కేట్ కట్ చేస్తున్న సర్పంచ్ రామ్‌రెడ్డి


పస్తాపూర్‌లో క్రిస్మస్ ప్రార్థనలుచేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం


క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్నఎమ్మెల్యే దంపతులు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మనూర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండలంలో గురువారం క్రైస్తవులు క్రిస్మస్‌వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని చర్చిలను రంగు రంగు విద్యుత్ దీపాలతో అలంకరించి వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. మనూర్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోజిరెడ్డి, సర్పంచ్ రమ్యసిద్దారెడ్డి, దిగంబర్‌రెడ్డి, బిరాదర్ దత్తు, ఫాస్టర్ ప్రకాష్, అంబాదాస్, మల్లేశం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

**కాశీపూర్‌లో...**

**కంది, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాశీపూర్ గ్రామంలో గురువారం ఎఫ్‌జిపిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకుని ఫాస్టర్ సుఖామణి క్రిస్మస్ వాక్యసందేశం అందించి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి అందరికి పండగ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో గురువారం జరుపుకున్న క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కొనింటి మానిక్‌రావు సతీ సమేతంగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ భావాన్ని, సేవా తత్పరతను, క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంగా సంతోకరమైన దినమని ఎమ్మెల్యే గుర్తుచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, నాయకులు, మాజీ కౌన్సిలర్లు నామ రవికిరణ్, షేక్‌ఫరీద్, పట్టణ మాజీ అధ్యక్షుడు యాకూబ్ మొహియోద్దిన్, అబ్దుల్లా, జగదీష్, చిన్నరెడ్డి, రరాథోడ్ భీమ్‌రావునాయక్, దీపక్, దత్తాత్రి, వెంకట్, ముర్తుజా, అలి, జుబేర్, గణేష్, వహీద్, చంద్రయ్య, రమేష్, సురేష్, ప్రవీణ్, చింటూ, ఫయాజ్, అశోక్‌రెడ్డి, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

**అల్లిపూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో...**

**జహీరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** పట్టణంలోని అల్లిపూర్‌లోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో గురువారం జరుపుకున్న క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ సతీసమేతంగా హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండగ శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వానికి ప్రతిక అని మాజీ మంత్రి చంద్రశేఖర్ గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో చర్చి ఫాస్టరర్లు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు.

ఫెయిత్ టెంప్ చర్చిలో...

**రామచంద్రాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఫెయిత్ టెంపుల్ చర్చిలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ వెన్నవరం సింధు, బిఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శరెడ్డి పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, క్రైస్తవులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**రామచంద్రాపురంలో...**

**రామచంద్రాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఆయా చర్చిలలో గురువారం క్రైస్తవులు జరుపుకున్న క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొని క్రిస్మస్ కేక్‌లను కట్‌చేసి ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్‌లలోని చర్చిలకు కేక్‌లు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

**టేక్మాల్‌లో...**

**టేక్మాల్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసరప్రాంతమంతా పండుగ వాతావరణంతో క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని గూడూరులో క్రైస్తవులు క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేసి పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**ఉమ్మడి పుల్‌కల్ మండలంలో...**

**పుల్‌కల్/చౌటకూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలో గురువారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. చర్చిలను అందంగా ముస్తాబుచేసి సర్పంచ్‌లను ఆహ్వానించి వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. చర్చిల్లో క్రిస్మస్ కేక్‌లను కట్‌చేసి ప్రార్థనలు చేశారు. చర్చి ఫాస్టర్లు సందేశాలు ఇచ్చారు. సర్పంచ్ పార్కుల రామ్‌రెడ్డి కేక్ కట్‌చేసి ప్రత్యేక ప్రార్థనలు చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్‌పార్టీ మండల ఉపాధ్యక్షులు రామాగౌడ్, గ్రామ అధ్యక్షులు వర్కల రమేష్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పాస్టరేట్ ఆఫీస్ బేరార్స్ కె గంగయ్య, బి మాణిక్యం, డి ప్రేమ్‌కుమార్, కమిటి సభ్యులు జి అశోక్, డి సామ్‌సన్, రాజు బి పురుషోత్తం, జి కరుణాకర్, బి ప్రభు కిరణ్, టి భూమేష్, యూత్ సభ్యులు బి చక్రపాణి, ప్రసన్న, సుకుమార్, నవీన్ పాల్గొన్నారు.

**పస్తాపూర్ చర్చిలో...**

**జహీరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని పస్తాపూర్ చర్చిలో క్రిస్మస్ పండగను పురస్కరించుకుని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు జి.శుక్ల వర్ధన్‌రెడ్డి, పాస్టర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో...**

**జహీరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో గురువారం క్రిస్మస్ పండగను పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్ దంపతులు ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్‌ను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు దంపతులచే కట్ చేయించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావుకు నామరవికిరణ్ శాలువాతో సత్కరించారు.


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సుప్రభాతరావు

## సమస్యలను పరిష్కారానికి కృషి

### కాంగ్రెస్ పార్టీ నేత చౌదరి సుప్రభాతరావు

**రామాయంపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త :** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారం, సూచనలతో ఒకటవ వార్డులో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాతరావు తెలిపారు. 1వ వార్డులో ఉన్న అంతర్గత రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, మంచినీటి సమస్యలు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కు సంబంధించి నిధులను మంజూరు చేయిస్తానని తెలిపారు మార్పిడి. ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలు మరియు కొత్త ఇళ్ల మంజూరు కోసం విన్నపాలు. వితంతు వికలాంగుల వృధ్యాప బీడీ కార్మికుల పెన్షన్ల అమలు మరియు కొత్త పెన్షన్ల మంజూరు కోసం విన్నపాలు తదితర సమస్యల పరిష్కారం కోసం ఆయన వార్డులో పర్యటించడం జరిగినది. కొనసాగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన ప్రారంభిచాల్సిన పనుల వివరాల సేకరణలో వార్డు ప్రజలతో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల తో చర్చించారు. అన్ని సమస్యలు లీలితి గారి దృష్టికి మరియు సీనియర్ నాయకులు హన్మంతన్న గారి దృష్టికి తీసుకువెళ్ళి వారి సహకారంతో పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు హామీ ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బైరామ్ కుమార్ గారు రామయంపేట పట్టణ లీది సెల్ అధ్యక్షుడు బొట్ల బాబు గారు సీనియర్ నాయకులు గావు భాస్కర్ గారు బైరామ్ శంకర్ గారు బైరామ్ శ్రీనివాస్ గారు బైరామ్ రామ చెంద్రం గారు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు కలసికట్టుగా పని చేయాలి

**నంగునూర్, డిసెంబరు 25,ప్రభాతవార్త :** మండలంలో నూతనంగా ఏర్పాటైన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫోరం కమిటీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావును జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయను కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సర్పంచ్‌ల ఫోరం మండల కమిటీని అభినందించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. నూతన కార్యవర్గం ఐక్యతతో ఉండాలన్నారు.


వాజ్‌పేయి 101వ జయంతిని జరుపుకుంటునన బిజెపి నాయకులు

## ఉప్పరిగూడెంలో వాజ్‌పేయి జయంతి

**చౌటకూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలను బిజెపి ఉప్పరిగూడెం గ్రామ కమిటి అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి గ్రామ కమిటి ఉపాధ్యక్షులు రాజు, కమిటి సభ్యులు, యువకులు బైరు రవి, బైరు ఆనంద్, మండలి చందు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో క్రిస్మస్ వేడుకలు

**గుమ్మడిదల డిసెంబరు 25 ప్రభాతవార్త :** క్రిస్మస్ పండుగను ఇండియా పెంతకోస్త చర్చ్, ఫస్ట్ ఇండియా పెంతకోస్త చర్చ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు పాస్టర్లు దినకర్ వి.టి.మథ్యకుట్టి నాయకత్వం ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు దినకర్, వి.టి. మథ్యకుట్టి మాట్లాడుతూ, ఏసుక్రీస్తు జన్మ మానవాళికి శాంతి, ప్రేమ, క్షమాభిక్షల సందేశాన్ని ఇచ్చిందన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా చిన్నారులు, యువత ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. యేసు జన్మ ఘట్టాలను నాటక రూపంలో ప్రదర్శించగా భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తుల మధ్య కేకులు కట్ చేయడం, శుభాకాంక్షలు పంచుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

**పేటలో...**

**సదాశివపేట, డిసెంబరు 25 (ప్రభాతవార్త):** క్రిస్మస్ పండుగ సందర్భంగా రాఘవేంద్ర నగర్ లో లోని ప్రేమ స్వరూపి చర్చి లో గురువారం నాడు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ డానియల్ రాజు మాట్లాడుతూ జన్మ ప్రపంచంలో ఉన్న ప్రతి మానవుల కొరకు ఏసుక్రీస్తు వారు లోకానికి వచ్చిన దేవుడవు అని తెలిపారు. అనంతరం భక్తులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

**సదాశివపేట, డిసెంబరు 25 (ప్రభాతవార్త):** పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని చేనేత సహకార సంఘం కార్యాలయంలో పట్టణ పద్మశాలి సేవా సమాజం. చేనేత సహకార సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ అధ్యక్షుడు మేకల జనార్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. పద్మశాలి కుల బాంధవులు అందరికీ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పద్మశాలిల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ స్వామి. సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పొర హరి హర కిషన్, అంబటి విశ్వనాథం, కోట రవీందర్, అడ్డ గట్ల మనోహర్, చిల్వర్ వెంకటేశం, రవికుమార్, గుజ్జరి ఆంజనేయులు, చింత చంద్రశేఖర్. పట్టణంలోని అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**టేక్మాల్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయక నిధి పేదలకు పెన్నిదని బొడ్మట్‌పల్లి గ్రామ సర్పంచ్ తలారి అవినాష్, గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకరప్ప పాటిల్, యువ నాయకుడు ఉప్పు వినోద్‌పాటిల్ అన్నారు. గురువారం బొడ్మట్‌పల్లి గ్రామానికి చెందిన ఏ పేద కుటుంబం ఆరోగ్య సమస్యతో ఉన్న పార్టీలకు సంబంధం లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్‌లు లు ఇప్పివడం చాలా సంతోషంగా ఉందన్నారు. మన నాయకుడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చొరవ తో మన గ్రామానికి చెందిన కంకర కృష్ణ తండ్రి కంకర మల్లయ్యకు రూ. 55000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఉపసర్పంచ్ నాగభూషణం, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు నర్సింలు, నాగప్ప, వార్డుమెంబర్లు గడ్డం గోపాల్, యువజన నాయకులు ధనుంజయ, గడ్డం పాండు, శ్రీనివాస్, నవాజ్‌రెడ్డి పాల్గొన్నారు.

## పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి : నరేంద్రనాథ్

**పాపన్నపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని పద్మశాలి ముద్దుబిడ్డ చాగల్ల నరేంద్రనాథ్ అన్నారు. గురువారం హైదరాబాద్ మియాపూర్ నరేన్ గార్డెన్స్‌లో పద్మశాలి మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనకబడ్డ మన పద్మశాలి బిడ్డలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని అన్ని రంగాలలో రాణించాలని హితవు పలికారు. అనంతరం ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యులుగా పోటీ చేసి ఓడిన మెదక్ జిల్లా పాపన్నపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు వళ్లందేశీ శ్రీనివాస్ ను శాలువా మెమెంటోతో ఘనంగా సన్మానించారు. పద్మశాలంతా ఒక్క తాటిపైకి వచ్చి మన కులానికి చెందిన వ్యక్తిని గెలిపించే విధంగా పనిచేస్తే ఓటమి లేకుండా ఉండేదనీ, అందుకు వ్యతిరేకంగా పనిచేసిన కలుపు మొక్కలను ఏరి పారేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు మ్యాకల జయరాములు, జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన పద్మశాలి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం యువత బిఆర్ఎస్‌లో చేరికలు

**జిన్నారం: డిసెంబర్ 24, ప్రభాతవార్త :** మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు సమక్షంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం కు చెందిన యువ నాయకుడు చిన్న బృందం హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ టి.సాయికిరణ్ రెడ్డి, ఖాజీపల్లి మాజీ సర్పంచ్ ఆకుల నవీన్, మాజీ ఎంపీటీసీ రత్నం ,ఆకుల భార్గవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం, ఖాసీం, ముఖ్య నాయకులు సంపత్ రెడ్డి, మైలారం శ్రీనివాస్, సమీర్, సురేష్, అశోక్, ముత్తు, ఎల్లప్ప, గిరి ఘని, శివ, శంకర్ ఇతర బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**పాపన్నపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండల కేంద్రంతోపాటు మిన్పూర్, గాజులగూడెం, పోడ్చెన్‌పల్లి, కుర్తివాడ, కొత్తపల్లి, ఆర్కెల గ్రామాల్లో ఏసయ్యా కోవెలలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునే ఫాస్టర్ లు చర్చ లకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# దంతేపల్లి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**రామాయంపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త**

రామాయంపేట మండలం మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దంతేపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ మస్కూరి బాలరాజు మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు వినతి పత్రం అందజేశారు. లక్ష్మాపూర్ నుండి ఆరేపల్లి తండా వరకు మంజూరైన బీటీ రోడ్డును డబుల్ రోడ్డు గా మార్చి వెంటనే పనులను ప్రారంభించాలని ఆయన కోరారు. తమ గ్రామంలో బిసి, కమ్యూనిటీ హాల్లోను నిర్మించాలని, అలాగే గ్రామము నుండి కాకుల గండి ( శివాలయం) వరకు ఐమాక్స్ లైట్లు, గ్రామంలో అన్ని వార్డుల్లో ను లైట్లు ఏర్పాటు చేయడానికి సహకరించాలని కోరారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డ్వాక్రా సంఘ భవన నిర్మాణానికి, ప్రాథమిక పాఠశాల చుట్టూ కూడా ప్రహరీ నిర్మాణానికి, మురికి కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని బాలరాజు ఎంపీకి అందజేసిన వినతిపత్రంలో కోరారు. గ్రామంలో నూతన బస్టాండు నిర్మించాలని, ప్రతిరోజు దంతపల్లి మీదుగా కామారెడ్డి వరకు ఆర్టీసి బస్సు నడపాలని ఆయన కోరారు.. తమ గ్రామ సమస్యలపై ఎంపీ సానుకూలంగా స్పందించాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా తమ గ్రామానికి 25 లక్షలు మంజూరు చేయించ దానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు.


రఘునందన్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న బాలరాజు